

మున్సిపల్ కమిషనర్లకు బదిలీ

ప్రజాశక్తి- పార్వతీపురంరూరల్

రాష్ట్రంలో మున్సిపల్ కమిషనర్లకు బదిలీలు జరిగాయి. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వై శ్రీలక్ష్మి ఉత్తర్వులు విడుదల చేశారు. స్థానిక మున్సిపాల్టీలో కమిషనర్‌గా పనిచేస్తున్న జె.రామప్పలనాయుడుకు విజయనగరం జిల్లా రాజాం మున్సిపాలిటీకి బదిలీ కాగా, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న పొందూరు సింహాచలం పార్వతీపురం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై రానున్నారు. అలాగే సాలూరు మున్సిపల్ కమిషనర్‌గా విశాఖపట్నం జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎస్ వెంకటరమణ బదిలీపై రానున్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్



జెండా వందనం చేస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్‌పి విక్రాంత్ పాటిల్

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

పార్వతీపురం మన్యం జిల్లాను అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ఎనలేని కృషి చేస్తుందని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ పేరేడ్‌లో వివిధ దళాలకు చెందిన పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆహుతులను ఉద్దేశించి కలెక్టరు ప్రసంగం ఇలా సాగింది...

జిల్లా ప్రజలందరికీ భారతదేశ గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు. మనప్రభుత్వాలు గత 75ఏళ్లుగా శ్రమిస్తూ సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తున్నారు. ఈసందర్భంగా గడచిన కాలంలో జిల్లాయంత్రాంగం చేసిన కృషి చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో 185 రైతుభరోసా కేంద్రాల్లో ధాన్యం సేకరణ చేపట్టాం. ఇప్పటి వరకు రూ.447కోట్ల విలువ గల 2,23,124మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ.428కోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశాం. జిల్లాలో గత ఖరీఫ్‌లో 22,900 22,900 క్వింటాళ్ల విత్తనాలు, 11,204 టన్నుల ఎరువులను దాదాపులక్షమంది రైతులకు సరఫరా చేశాం. జిల్లాలో 819 ఎకరాల కొత్త ఆయకట్టును తోటపల్లి కుడికాలువ కిందకు తీసుకొచ్చాం. అలాగే జిల్లాలో మైస్కూల్ మై ప్రైడ్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఉన్నత పాఠశాలకు జిల్లాఅధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాం. జిల్లాలో వైద్యరంగానికి అత్యంతప్రాధాన్యత ఇస్తున్నాం. జిల్లాలో గర్భిణుల్లో రక్తహీనత, మాతాశిశుమరణాలు తగ్గించేందుకు కృషి చేస్తున్నాం. జిల్లాలో వైద్యకళాశాల, పార్వతీపురం, సీతంపేట లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు సాలూరు, కురుపాం, భద్రగిరి, సీతంపేటల సిహెచ్ సి లు అప్‌గ్రేడేషన్ పనులు చివరి దశలోవున్నాయని అన్నారు. జిల్లాలో 2,21,885 గృహాలకు ఈ ఏడాదికి తాగునీరందించేందుకు జలజీవన్ మిషన్ మంజూరైంది. 'పేదలందరికీ ఇళ్లు'కార్యక్రమంలోభాగంగా గ్రామీణ్ పిఎంఎవైతో సహా జిల్లాలో27,142 గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు12,448 గృహాలనిర్మాణంపూర్తి అయ్యాయి. ఉపాధిహామీ చట్టం కింద జిల్లాలో 3.95లక్షల జాబ్ కార్డులు మంజూరు చేశాం. జిల్లాలో 311 గ్రామసచివాలయ భవనాల నిర్మాణం ప్రారంభించగా 125 భవనాలు పూర్తయ్యాయి.

గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 1766పనులను రూ.44.73 కోట్లతో మంజూరు చేయడం జరిగింది. జిల్లాపర్యాటకానికి సంబంధించి సీతంపేటలో గిరిజన మ్యూజియం, జగతిపల్లి, అడాలి వ్యూపాయింట్ల వద్ద పర్యాటక పనులను రూ.1.40 కోట్లతోను, గుమ్మలక్ష్మీపురం మండలం ఎస్.కె.పాడులో ఎకోటూరిజం ప్రాజెక్టు పనులు రూ. 1.80 కోట్లతో చేపడుతున్నాం. ఈఏడాది 542 వ్యవసాయ విద్యుత్కనెక్షన్లను విడుదల చేశాం. అడ్డపుశీల, అరసాడలో రూ.4 కోట్ల వ్యయంతో సబ్‌స్టేషన్లు మంజూరు చేశాం. యువ జనశక్తిని సముచితంగా వినియోగించుకోవడంలో భాగంగా జిల్లాలో వినూత్న కార్యక్రమం "అభిలాష" ను ప్రారంభించాం. 97 గ్రామసచివాలయాలపరిధిలో సామాజిక గ్రంథాలయాలు ఏర్పాటు చేశాం. జిల్లాలో 20 జాబ్ మేళాలు నిర్వహించి 2581మందికి ఉపాధి కల్పించాం. జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం. జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం (రీసర్వే) 366 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ ప్రారంభించి 291గ్రామాల్లో పూర్తి చేశాం. ఈఏడాది జిల్లాలో 2540 మంది లబ్దిదారులకు 1947 ఎకరాల భూమిని పంపిణీ చేశాం. జిల్లాలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నాం. జిల్లాసంపూర్ణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ అంకితభావంతో సహకరించాలని కోరుతున్నాను.



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.. శకటాలు

గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన శకటాల ప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ ప్రదర్శనలో విద్యాశాఖ శకటానికి ప్రథమ బహుమతి రాగా, ఓటరు అవగాహన కొరకు రెవెన్యూ శాఖ రూపొందించిన శకటం ద్వితీయ బహుమతి పొందింది. డి ఆర్‌డిఎ శాఖ ప్రదర్శించిన శకటం తృతీయ బహుమతి పొందింది. అలాగే సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాల్లో భాగంగా జిల్లాకు చెందిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. డివిఎంఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నమో నమో నమో భారతాంబే శాస్త్రీయ నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. జోగింపేట కెజిబివి విద్యార్థులు ప్రదర్శించిన భరతమాత కన్న బిడ్డలం దేశభక్తి గీతం ప్రేక్షకులను అలరించగా, భామిని కెజిబివి విద్యార్థినిలు ప్రదర్శించిన థింసా నృత్యం ప్రేక్షకులను మైమరపించింది. ఈ నత్యం ప్రదర్శన ప్రథమ బహుమతిగా పొందినట్లు ప్రకటించారు. అలాగే లంకజోడు గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన దేశభక్తి గీతం కూడా అలరించింది.



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు



ప్రథమ బహుమతిని గెలుచుకున్న విద్యాశాఖ శకటం



అభిలాష గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

రైతులకు ద్రోహం చేస్తున్న బిజెపి విధానాలను వ్యతిరేకించండి

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

బిజెపి, ఆర్‌ఎస్ఎస్ విధానాలు దేశానికి చాలా ప్రమాదమని, రాజ్యాంగ స్ఫూర్తితో ఆ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఎపి రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చ, ట్రేడ్ యూనియన్ల ఐక్యవేదిక దేశ వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం రైతు, కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక పార్వతీపురం రాయగడ రోడ్డు మార్కెట్ యార్డ్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా బెలగాం చివరి వరకు ట్రాక్టర్లు, బైకులతో ర్యాలీ నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చ మన్యం జిల్లా కన్వీనర్ బంటుదాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తితో పాటు రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాషా, ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు బి.నరసింగరావు, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె..గంగునాయుడు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రమణి, గిరిజన సంఘం జిల్లా నాయకులు కె.మన్మథరావు, వ్యవసాయ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.నాయుడు, ఎపి రైతు సంఘం సహాయ కార్యదర్శి రెడ్డి రమణమూర్తి, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.సంగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.సూరయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకాల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాల వల్ల రైతులు, కార్మికులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ, పౌరులకున్న హక్కులను కాలరాస్తుందని అన్నారు. రైతుల ఆందోళన సందర్భంగా సందర్భంగా మోడీ దిగివచ్చి రైతులకు మద్దతు ధరతో పాటు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మోడీ, నేటి వరకు పరిష్కరించలేదన్నారు.

సంయుక్త కిసాన్ మోర్చ, ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యాన భారీ ర్యాలీ



పట్టణంలో ర్యాలీ చేస్తున్న రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు

మోడీ తీసుకొస్తున్న రైతు కార్మిక చట్టాలను రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బలపరుస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అన్నిరకాల పంటలకు కనీస మద్ధతు ధరను ఇవ్వాలని, సాగులో ఉన్న కౌలు రైతులకే నష్టపరిహారాలు భీమా సౌకర్యం ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టం సవరణలు ఉపసంహరించాలని, ఆదివాసుల హక్కులను కాపాడాలని వివిధ ప్రాజెక్టుల సాగునీటిని చివర ఎకరం వరకు అందించాలని, వ్యవసాయ పంటల అనుబంధ పరిశ్రమలను జిల్లా ఏర్పాటు చేయాలని, పాలకొండ డివిజన్ జంపర్ కోట ప్రాజెక్టును పూర్తిచేయాలని, రైతులందరికీ పూర్తి రుణమాఫీ చేసి, చట్టం చేయాలని భూ హక్కుల చట్టం 22ను ఉపసంహరించాలని, లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ తెలిపించాలని డిమాండ్ చేశారు.

ఓట్ ఫర్ ఒపిఎస్ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

ఓటు ఫర్ ఒపిఎస్ పేరిట ఈనెల 28వ తేదీన రాజమండ్రిలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగే సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం పార్వతీపురం మండలం, బందలుప్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వారం రోజులలో సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ తీసుకు వస్తానని చెప్పిన జగన్ మాటతప్పారని అన్నారు. రాజమండ్రి సభకు అన్ని రాజ కీయ పార్టీలను ఆహ్వానించామని, ఈ సభలో వారి వైఖరిని స్పష్టం చేయాలని కోరామని అన్నారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ ను తీసుకు వచ్చేందుకు మొదటి సంతకం ఎవరు చేస్తారో వారికే ఉద్యోగులు, ఉపాధ్యాయులు మద్దతు ఉంటుందని అన్నారు. ఈ సభకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై జయ ప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎస్ పోరాట నాయకులు సంతోష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధికి శ్రమించా : రాజన్నదొర

ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లు, వంతెనల పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

ప్రజాశక్తి - పాచిపెంట

మండలంలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు మంజూరైనా అటవీ శాఖ అభ్యంతరాల వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, వాటి అనుమతుల కోసం ప్రతి కార్యాలయం చుట్టూ తిరిగి మూడేళ్ల శ్రమించి అనుమతులు సాధించానని డిప్యూటీ సిఎం పి.రాజన్న దొర అన్నారు. మండలంలోని గొట్టూరు పంచాయతీ ఆలూరు నుంచి మోదిగ పంచాయతీ మోదిగ గ్రామం వరకు 5.5 కిలోమీటర్లు బిటి రోడ్డుకు రూ.4.03కోట్లు, రూ.7.45కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే గుమ్మిడిగూడ పంచాయతీ నీలమ్మవలస నుంచి గుమ్మిడిగూడ వరకు 6.2 కిలోమీటర్లు రూ.3.76కోట్లుతో నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అవసరమైన చోట్ల రోడ్లు, వంతెనలతో పాటు తాగు, సాగునీరు మంజూరు చేశానని తెలిపారు. ఐదేళ్లకొకసారి ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి వచ్చి కల్లబొల్లి అబద్ధాలు చెప్పి ఎన్నికల వేళ మళ్లీ ప్రజలను మోసగించేందుకు ఓట్లు అడుగుతారని, అటువంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు తదితర అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న సిఎం జగన్ మోహన్‌రెడ్డిను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి బి.ప్రమీల, మండల వైసిపి అధ్యక్షులు జి.ముత్యాలనాయుడు, వైస్ ఎంపీపీలు ఎం.నారాయణ, కె.రవీంద్ర, పి వీరమనాయుడు, డి.బాబ్జీ, టి.గౌరీశ్వరరావు, పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా బిఎల్‌ఒకు అవార్డు

ప్రజాశక్తి - భామిని

మండలంలోని బొడ్డగూడ బిఎల్‌ఒగా విధులు నిర్వహిస్తున్న పి.చందన అరుదైన గౌరవం లభించిది. బిఎల్ఒ పనితీరును బట్టి రాష్ట్ర ఎన్నికల కమిషన్ అవార్డులు ప్రకటించింది. ఈ మేరకు భామిని మండలం బొడ్డగూడ బిఎల్ఒ పి. చందన సకాలంలో నిర్దేశించిన ఎన్నికల బాధ్యతలు నిర్వహించడంతో ఆమెను గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గవర్నర్ అబ్దుల్ నజార్, ఎన్నికలు ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనా, ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి చేతులు మీదుగా అవార్డు, ప్రశంస పత్రం అందుకున్నారు. బిఎల్ఒ చందనకు స్థానిక తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ముందు టిడిపిని చక్కదిద్దుకోండి

వైసిపి నాయకుల హితవు

ప్రజాశక్తి-సాలూరు

నియోజకవర్గంలో టిడిపిని ముందు చక్కదిద్దుకోవాలని వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, మండల వైసిపి అధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాసరావు హితవు పలికారు. శుక్రవారం డిప్యూటీ సిఎం రాజన్నదొర క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నెలిపర్తి గ్రామంలో మొత్తం 260 కుటుంబాలు ఉంటే టిడిపిలో 400 కుటుంబాలు చేరాయని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్ వర్గానికి చెందిన వారు నియోజకవర్గ ఇన్ఛార్జి సంధ్యారాణి వర్గంలో చేరితే వైసిపి నాయకులు కార్యకర్తలు చేరారని ప్రచారం చేయడం తగదన్నారు. గ్రూపు రాజకీయాలతో సతమతమవుతున్న పార్టీని గాడిలో పెట్టుకోలేక వారి అసమర్ధతని కప్పిపుచ్చుకునేందుకు వైసిపి నుంచి కార్యకర్తలు చేరినట్లు ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు.ఇలాంటి చౌకబారు ప్రచారం మానుకుని సొంత పార్టీ లో నెలకొన్న గ్రూపు రాజకీయాలను చక్కదిద్దుకోవాలని హితవు పలికారు. సమావేశంలో ఎద్దు వేణు, ఎస్.జయసింహ పాల్గొన్నారు.

టిడిపి గెలుపునకు కృషి

ప్రజాశక్తి-పాలకొండ

టిడిపి గెలుపునకు కృషి చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మక జయకృష్ణ అన్నారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యాన కార్యకర్తలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇన్‌ఛార్జులు, బిఎల్ఎలు, స్టేట్ పార్టీ ట్రైనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. ఓటరు జాబితాల్లో తప్పులుంటే పార్టీ దృష్టిక తేవాలన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆనాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తన స్వార్థ ప్రయోజనాల కోసం తూట్లు పొడుస్తూ నిర్వీర్యం చేస్తోందని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోలక అవినాష్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్విన్‌పేటలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం రాజ్యాంగ పీఠిక చదువుతూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలకు రక్షణ లేకుండా చేస్తుందని విమర్శించారు. గిరిజనులకు వెన్నుముకగా ఉన్న జిఒ 3, పీసా చట్టం రద్దు చేశారని అన్నారు. రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మోడీ తన అధికార బలంతో నూతన రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. గిరిజనుల హక్కులు, చట్టాలను కాపాడుకోవాలంటే ఐక్యంగా పోరాటాలు చేయాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి మండంగి రమణ, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బిడ్డిక శంకరరావు, ఎం.సన్యాసిరావు, పి.మోహన్ రావు, బి.ఆడిత్, సత్యం, అడ్డుమేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు టీ గంగారావు, సవర భాష వాలంటీర్లు పాల్గొన్నారు.

సాలూరు: బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వైనాయుడు, కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి టి.అఖిల్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వారు బంగారమ్మపేటలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 28,29 ప్రకారం కల్పించబడిన మతస్వేచ్ఛ హక్కును మోడీ ప్రభుత్వం హరిస్తోందని అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రంజిత్, రామకష్ణ,ఆది, మంగమ్మ పాల్గొన్నారు.

పాలకొండ : రాజ్యాంగం పరిరక్షణకు రిపబ్లిక్ డే సందర్భంగా పాలకొండలో ఎలాం జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల.రమణారావు మాట్లాడుతూ భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కల్పించిన హక్కులపై తూట్లు పొడిచేలా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ కార్యదర్శి కాద రాము, గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎస్.గంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులు దూసి దుర్గారావు, ఆటో యూనియన్, వివిధ సంఘాల నాయకులు, లాస రాము, ఎస్.నాగరాజు, ఎస్.వేణు, ఎన్. రాంబాబు, ఎస్.రామకృష్ణ, ఎస్.శ్రీధర్, ఎస్.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంటౌన్ : సిఐటియు, పట్టణ పౌర సంక్షేమ సంఘం, ఐద్వా ఆధ్వర్యాన 25వ వార్డులో వేమకోటివారి వీధి లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసింఐఛీశీఅవగావు,ఐద్వా పట్టణ నాయకులు గెద్ద తులసి, పట్టణ సిఐటియు నాయకులు బంకురు సూరిబాబుల ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని కాపాడాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ



అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

నేడు ఎస్ఆర్ పేటలో ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి -గరుగుబిల్లి

మండలంలోని సన్యాసిరాజుపేటలో శనివారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం జరుగుతుందని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కెకెసాగర్ వర్మ తెలిపారు. రోగులకు తనిఖీలతో పాటు ఆరోగ్యశ్రీ గురించి అవగాహన కల్పిస్తామని తెలిపారు.

వీరఘట్టం : మండలంలోని నడిమికెళ్లలో శని వారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ డి.శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య సిబ్బందితోపాటు, సచివాలయ సిబ్బంది హాజరుకావాలని తెలిపారు.

ఎన్నికల శంఖారావానికి 'సిద్ధం'

- ఆర్‌టిసి బస్సులన్నీ సంగివలసవైపే
- 235 బస్సులు తరలింపు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఎన్నికలకు 'సిద్ధం' పేరిట భీమిలి మండలంలో నిర్వహిస్తున్న వైసిపి సభకు ఆ పార్టీ నాయకులు, ముఖ్యకార్యకర్తలు సర్వం సిద్ధమయ్యారు. ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో వెళ్లేందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకున్నారు. మొత్తం ఐదు డిపోల నుంచి 235 బస్సులను సభకు కేటాయించినట్టుగా సమాచారం. ముఖ్యంగా పార్టీ తరపున ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేశారు. సార్వత్రిక ఎన్నిల సమర శంఖారావం మోగించేందుకు 'సిద్ధం' పేరిట విశాఖ జిల్లా భీమిలి మండలం, సంగివలస సమీపంలోని అనిట్స్ కళాశాల మైదానంలో శనివారం వైసిపి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. సభలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సన్నద్ధతపై కీలక ప్రసంగం చేయనున్నారు. ఈనేపథ్యంలో ఉత్తరాంధ్రలోని ప్రతి గ్రామంలోని నాయకులు, ముఖ్య కార్యకర్తలు కదిలి రావాలని ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఈనేపథ్యంలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలోని నాయకులు అందుకనుగుణంగా నాయకులు, కార్యకర్తల ప్రయాణ ఏర్పాట్లు, భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. విజయనగరం, ఎస్.కోట డిపోల నుంచి 100 ఆర్టీసి బస్సులను సాలూరు, రాజాం, బొబ్బిలి నియోజకవర్గాలకు కేటాయించారు. పార్వతీపుం డిపో నుంచి 55, పాలకొండ డిపో నుంచి 45, సాలూరు డిపో నుంచి 35 బస్సులను వైసిపి సభకు కేటాయించారు. ఈ బస్సులన్నీ పాలకొండ, కురుపాం, పార్వతీపురం నియోజకవర్గాల కార్యకర్తలకు అందుబాటులో పెడతారని సమాచారం. బస్సులతోపాటు కార్లు, టాటామేజిక్స్, ఆటోలు కూడా కొన్ని గ్రామాలు, పట్టణాల నుంచి బయలుదేరుతాయని తెలిసింది. ముఖ్యంగా ఆర్టీసి బస్సుల భారం నాయకులపై పడకుండా పార్టీ రాష్ట్ర కేంద్రం చూస్తుందని పలువురు నాయకులు అంటున్నారు. పార్వతీపురం నియోజక వర్గంలోని ప్రతి సచివాలయం నుంచీ 40నుంచి 50మందికి తగ్గకుండా తరలించేందుకు సన్నాహాలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఆదేశించినట్టు సమాచారం. పాలకొండ నియోజకవర్గం నుంచి మండలాలవారీగా 5వేల మందిని తీసుకురావాలని పార్టీ రాష్ట్ర కేంద్రం టార్కెట్ అదేశించినట్టు సమాచారం. ఇటు సభకు దగ్గరగావున్న విజయనగరం, ఎస్.కోట, నెల్లిమర్ల నియోజకవర్గాల నుంచి ఎక్కువ మందిని హాజరుపర్చేందుకు జిల్లా పార్టీ నిర్ణయించింది. ఈ సభ ద్వారా కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేయాలని భావిస్తు న్నారు. మిగిలిన నియోజక వర్గాల్లోనూ శక్తిమేర జననాన్ని బయలుదేరేంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.





















ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

75వ గణతంత్రదినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ నిషాంత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను పలువురు అధికారులు, సిబ్బంది అందుకున్నారు. అందుకున్న వారిలో....

జిపిఎస్ ప్రసూన (జిల్లా అటవీశాఖాధికారి), కె.హేమలత (ఆర్‌డిఒ), కె.రాబర్ట్పల్ (జిల్లా వ్యవసాయ శాఖాధికారి), కె.శ్రీనుబాబు (జిల్లా అగ్నిమాపక అధికారి), కె.సత్యనారాయణ రెడ్డి (జిల్లా సూక్ష్మ నీటిపారుదల శాఖాధికారి), జెవిఎల్ఎన్ మూర్తి (లీడ్‌బ్యాంకు మేనేజర్), ఎం.డి నాయక్ (సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్), ఆర్.శివప్రసాద్ (జిల్లా సివిల్ సప్స్ అధికారి), కె. రామచంద్రరావు (డ్వామా పీడీ), వై. సత్యంనాయుడు (ఎపిడి డిఆర్‌డిఎ), వి. రుపతయ్య (జిల్లా మత్స్యశా ఖాధికారి), ఆర్.అప్పలనాయుడు (ఇఇ నీటి పారుదలశాఖ), బి.జగన్నాథరావు (డిఎంహెచ్ఒ), డాక్టర్ బి.వాగ్దేవి (డిసిహెచ్ఎస్), డాక్టర్ జగన్మోహన్రావు (డిఎంఒ), ఎంవిఆర్ కృష్ణాజీ (జిల్లా పంచాయతీరాజ్ అధికారి), బి.సత్య నారాయణ (డిపిఒ), వివి గోపాలకృష్ణ (డీఎల్డీఒ), సి.మధుబాబు (జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి), వేణుగోపాలరావు (ఇఇ ఆర్అండ్‌బి), ఒ.ప్రభాకరరావు (ఇఇ ఆర్ డబ్ల్యూఎస్), ఎన్.ప్రేమ్ కుమార్ (డిఇఒ), ఎం.డి గయాజుద్దీన్ (జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి), యు. సాయికుమార్ (జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి), ఎస్.వెంకటేశ్వ రరావు (డిఎస్ఇఒ), సి.మల్లికార్జునరెడ్డి (జిల్లా రవాణాశాఖాధికారి), శశికుమార్ (మోటార్ వెహికల్ఇన్స్పెక్టర్), టివిఎస్ సుధాకర్ (జిల్లా ప్రజారవాణా అధికారి), కె.కవిత (అసిస్టెంట్ డైరెక్టర్ దివ్యాంగసాధికారత)

కలెక్టరేట్ సిబ్బంది : ఆర్.ఉమామహేశ్వరరావు, డి.రవి, జి.శ్రీరామ్మూ ర్తి, కె.చంద్రమౌళి, జి.శ్రీనివాసరావు, ఎం.మంజూష, బి.మనోజ్ కుమార్, ఎం.హైమవతి, కె.కారీ, ఎ.ఉమామహేశ్వరరావు, పి.కామరాజు, రెడ్డి మనోజ్, టి.రామారావు, జి.నవీన్, జి.నరేంద్రప్రసాద్. **రెవెన్యూ సిబ్బంది (తహశీల్దార్లు) :** సిహెచ్ సత్యనారాయణ, డివివి సీతారామయ్య, ఎన్.శివన్నారాయణ, ఆర్.బాలమురళీకష్ణ, వివి వెంకటరమణ (కంప్యూటర్ ఆపరేటర్), **విఆర్‌ఒలు** జి.వెంకటరమణ, వి.అలివేలు, పి.మహేంద్ర, వి.రవిరాజు, ఎస్.లక్ష్మి, **విఆర్ఎలు** ఎం.జగన్నాథం, బి.దిలీప్‌కుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు టి.సంధ్యారాణి, కె.దామోదర్, పి.పృథ్వీసేన, బి.కిరణ్, పి.రాధాకృష్ణ పట్నాయక్, వి.మీనాక్షి, టి.కృష్ణసాయి, ఎన్.లక్ష్మణ్, పీఎస్ఎల్ కుమార్, జి.శ్రీనివాసరావు, జి.హేమలత, వి.గణేష్‌కుమార్, బి.నాగరాజు, పి.తిరుమలరావు, ఎం.జగదీశ్వరరావు, ఎ.మంగమ్మ, పి.ఎర్రయ్య. జుడీషియల్: కె.శంకరరావు (పీపీ), బి.సత్య నారాయణ (ఏజీపీ). **పోలీసు సిబ్బంది :** ఎన్.గణపతిరావు, పి.సంజీవు, టి.నందనకుమార్, ఎస్.రవి వైడి దొర, వి.రామకృష్ణ, సిహెచ్ లలిత, వి.శ్రీలక్ష్మి, ఎస్. ధనుంజయరావు, ఎన్.నీలంతం, ఎం.వెంకటరమణ, వై.రామరాజు, టి.తిరుపతిరావు, జి.రామకృష్ణ, ఎం.అప్పన్న, జి.కిశోర్‌కుమార్, వి.బంగార్రాజు, ఆర్.రామ్మోహనరావు, ఎస్.శ్రీనివాసరావు, ఎస్.విజయకుమార్, ఎ.చిన్నయ్య, ఎ.ఉమామహేశ్వరరావు, ఎం.సురేష్, బి. రాజారావు, సిహెచ్ చిరంజీవరావు, పి. శ్రీనివాసరావు, పి.ఉమామహేశ్వరరావు కె.ఉమామహేశ్వరరావు, ఎం. కష్ణమూర్తి. ఎస్ఇబి, కె.శ్రీనివాసరావు, డి.సూర్యనారాయణ, కె.సింహాచలం, పి.ఉదయ భాస్కర్, ఎం.హరికష్ణ, ఈవీజీ నాయుడు, ఎం.క్రాంతికుమార్, కె.అప్పలరాజు, కె.కృష్ణమూర్తి, ఎం.సత్యనారాయణ, వి.మురళీమోహనరావు, పి.సూర్యకుమారి, ఎం. కుసుమకుమారి, ఎన్. హర్ష వర్ధన్, కె.శ్రీరాములు, ఈశ్వరరావు, విజిలెన్స్ అం డ్ ఎన్ఫోర్స్మెంట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ డి.శివ రాం, ఎం.సింహాచలం, డిప్యూటీ జైలర్, ఎస్.జగ దీశ్వరరావు జైలు వార్డర్. **అటవీశాఖ:** కె.మణికంఠేష్. ఎ.లక్ష్మణరావు నాయుడు, ఎస్.పుష్పలత, కె.దాలినాయుడు, కె.నీలవేణి, పి.తిరుమలరావు, ఎన్.రామారావు, ఎం. సుమ, **అగ్నిమాపక శాఖ:** ఎం.భగవాన్రావు, అబ్దుల్ బాబా, ఎం.నాగరాజు, **ఏపీఎస్ఆర్టీసి** ఎస్ఎస్ రాములు, కేకే రావు, డి.దేముడు, బి. యేసు, ఎన్జ రావు, ఎస్.సుధాకర్. **జిల్లా పరిషత్ (ఎంపిడిఒ)** షేక్ మహ్మద్ జావేద్, ఎస్.సాల్మన్ రాజు, కె.గీతాంజలి, పి. లక్ష్మీకాంత్, పి.శ్రీనివాస రావు, ఎంఎల్ఎన్ ప్రసాద్, ఎఒ వి.క న్నంనాయుడు, ఎస్ఎ, కె.రామన్న (జెఎ), **ఐటిడిఎ పార్వతీపురం**: కె.మణిభూషణరావు, జి.తిరుపతిరావు, జి.రాజు, ఎం. సత్యనారాయణ, **ఐటిడిఎ సీతంపేట :** ఎస్.వెంకట గణేష్, టి.ఆదినారాయణమూర్తి, బి.కామేశ్వరరావు. **ఐఅండ్ పిఆర్ :** పి.గణపతిరావు, పి.ప్రసాద్, ఏపీఈపీడీసీఎల్ డీఈఈ కె. వెంకటరత్నం. **సివిల్ సప్ లెస్ట్:** వై.కిరణ్కుమార్, డి. తేజారాం, జీఎల్ ప్రశాంతి, ఎ.చంద్రశేఖర్, **సర్వే డిపార్ట్మెంట్:** టి.రామ్మోహన్, జి.హనుమంత రావు, ఆర్.వెంకటరత్నం, ఎం. రాజేష్, డి. సునీల్ గుప్తా, బి.సత్యనారాయణ, ఎస్.సురేష్, జి.భాను ప్రసాద్, ఎన్.శివ, ఎం.కిరణ్, కె.సురేష్, ఎ.మా ధురి, కెఎస్ఇఒఎస్ సన్యాసిరావు, కె. అంబికాలమ్మ, కె.ఎస్ఎల్ మంగేశ్వరి, ఎం.లక్ష్మణరావు, ఎం.లక్ష్మి. **స్టాటస్టిక్స్:** కెబి రామానుజాచార్యుల, కె.జయప్రకాశ్, కె.విజయరావు. **'మెప్మా:** ఎస్. శశిభూషణ. **మున్సిపల్ శాఖ:** జె.రామప్పలనాయుడు, ఆలూరు సుధారాణి, ఎ.శివప్రసాద్, నల్ల శివ, సీదరపు వర హాలు, కె.రామగోపాల్, జె.శివగౌరి, కె.షణ్ము ఖరావు. **డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్:** డాక్టర్ కె.హరిజగన్, డాక్టర్ ఎం.సంధ్య, బి.కమల, బి.మాధురి, కె.కిశోర్, వి.ప్రేమకుమారి, ఎన్.ప్రమీల, వీసీహెచ్ కోటనాయక్, ఎస్ వీ శ్రీకాంత్, పి.స్వాతి, పి. అయ్యప్ప, టి.రాములు, డాక్టర్ ఎ. ఉష డాక్టర్ ఎల్. గోపాలరావు, డాక్టర్ సత్యసుధీర్, డాక్టర్ కె.సందీప్, డా.జి. త్రివేణి, డాక్టర్ ఆర్.రమ్య. **వైద్యారోగ్యశాఖ:** డాక్టర్లు కె.రవి, కె.చిత్ర, ఎన్. నీలవేణి ఒ.సాయికిరణ్, టి.జగన్మోహన్రావు, ఎం వినోద్, కమలనాథ్, డాక్టర్ క్రాంతి కిరణ్మయి, జి. తిరుపతిరావు, సీహెచ్ ఉదయకుమారి, బి.సన్యా సిఅప్పారావు, యు.మురళి, డి.సోమేశ్వరి, వి.సంతోషమ్మ, టి. నారాయణమ్మ, ఎం.భాగ్యలక్ష్మి, ఎం.సరస్వతి, ఎన్. శ్యామలరావు, సీహెచ్ సూర్య నారాయణ రాజు, ఎస్.ఉదయకుమార్, ఎస్. ప్రసా దరావు, కె. దుర్గాప్రసాద్, ఎస్. నారాయణరావు,వి.సన్యాసిరావు, డాక్టర్ ఎ. శ్యామ్‌కుమార్. **తోటపల్లి ప్రాజెక్టు:** పి. శ్రీనివాసరావు, వై. శ్రీనివాస రావు. **అత్యవసర సర్వీసుల సిబ్బంది:** బి.శ్రీనివాసరావు, ఎన్.చంద్రశేఖర్, సిహెచ్ ప్రసాదరావు, ఎ.స్వామినాయుడు, వి.వాసు, గేదెల అప్పల నాయుడు, ఐసిడిఎస్: బి. అనంతలక్ష్మి, వి.సంధ్యారాణి, ఎం . వెంకట్రావు, బి.సత్యవతి. **వ్యవసాయశాఖ:** పి.శ్రీదేవి, టి.జోత్స్న, పి.అచ్యుతరావు, ఆర్.ప్రియాంక, వై.సంధ్యారాణి, ఎస్.రమణారావు, శంకర్, జె. క్రాంతికుమార్, వి.శ్రీరాములు గురుకులం, ఎ.అశోక్. **ఆర్అండ్‌బి :** రాజేంద్ర కుమార్, జె. జగన్మో హన్రావు, టి. రఘురాంకృష్ణ, **బిసి వెల్ఫేర్ :** పి.సన్యాసిరావు, టి. వెంకటేష్, జి. నాగేశ్వరరావు. **సెరికల్చర్:** ఎం. సుభద్రమ్మ, **పంచాయతీరాజ్ :** ఎం.రత్నకుమార్, కె.తవిటిరాజు, ఎస్. మురళీధరరావు, హెచ్ భవాని శంకర్, ఎస్.ధ ర్మేంద్ర, బి.లక్ష్మీమిత్ర. **జిఎస్ డబ్ల్యూఎస్:** పి.ప్రహ్లాద్ కుమార్, కె.వెంకటలక్ష్మి. **ట్రెజరీ:** పి.కిశోర్ రాజు, జి. శంకరరావు పరిశ్రమల శాఖ: పి. సీతారాం, **డిఆర్‌డిఎ :**కె.సతీష్, కె. హేమలత, బి. శివున్నా యుడు, కె. లతశ్రీ. **డ్వామా :** జి.నాగలక్ష్మి, డి.శివరాం కష్ణ–ఏపీసీ, బి. కష్ణప్రసాద్, జి. పద్మ, బి. భానుచంద్ర, బి.తిరుపతిరావు, పి.పాండు రంగారావు, టి.తిరుపతిరావు, కె. లక్ష్మీనారాయణ, ఎస్.మురళి, ఎస్.దుర్గారావు, జి చంద్రశేఖర్, ఎన్. కుమార్ ప్రసాద్. **సోషల్ వెల్ఫేర్:** పి.శశిభూషణరావు, కె. కూర్మమ్మ, డి.నీలాద్రిరావు, ఎన్. చక్రపాణి. **ఆహార భద్రత:** ఎన్.లక్ష్మి, **మత్స్యశాఖ:** ఎన్.వినీత, డి.కష్ణమూర్తి, స్పోర్ట్స్ అథారిటీ: కె. గణేష్, బి ఈశ్వరరావు, కోచ్, డీటీ గాంధీ, **పశు సంవర్ధకశాఖ:** కె.ప్రసాద్, బి.శ్రీనివాసరావు, సన్యాసినాయుడు, ఆర్జే శంకరరావు, ఎంవీర మణ, కె.ప్రభాకరరావు, **ఎపి టిడ్కో :** ఆర్. శశిధర్, డి.ప్రవీణ్, ఎం.స్వాతి **కమర్షియల్ ట్యాక్స్:** బి. ద్రోణాచార్యులు, ఆర్వీఎస్ఎస్ నగేష్, డి.తిరుపతిరావు **హౌసింగ్:** సీహెచ్ జానకిరామ్, డి.తారేశ్వరరావు, **ఏపీఈడబ్ల్యూఐడీసీ:** జి.నారాయణస్వామి, వై.జగ్గారావు, **ఎస్సీ కార్పొరేషన్:** సీహెచ్ రాధాకుమారి, **స్కిల్ డెవలప్మెంట్:** బి.శ్రీనివాసరావు, ఆర్.అశ్విని కుమారి, పి.జగ్గునాయుడు, డి. ప్రవల్లిక ఆర్ డబ్ల్యూఎస్: పి.వనజాక్షి, **హార్టికల్చర్:** జి. వెంకటలక్ష్మి, కె.భాస్కరరావు డిసేబుల్డ్ వెల్ఫేర్ పీవీ రమణమూర్తి, **చేనేత, జౌళిశాఖ :** ఎస్ వెంకటరమణ, **ఎలక్షన్ సెల్:** ఆర్. వెంకటమహేష్ **,ఆచార్య ఎన్జరంగా యూనివర్సిటీ:** డాక్టర్లు ఎస్. శ్రీనివాసరాజు, అమతావీణ, ఎస్.స్వాతి, **కోఆపరేటివ్ డిపార్ట్మెంట్:** జి. రామకష్ణ, టీజీ సుధీర్ కుమార్, పి. వేణుగోపాలరావు. **మైక్రో ఇరిగేషన్:** ఎస్. కేశవరావు, **వాటర్ సోర్సు:** బి.శంకరరావు, ఎన్.పకీరు. **మార్కెటింగ్:** వి.సతీష్ కుమార్, **ఆరోగ్యశ్రీ:** డి.రాంబాబు, **గ్రౌండ్ వాటర్:** జి. రామారావు, ఇ. శ్రీదేవి, **విద్యాశాఖ:** ఎస్.మధు కిశోర్, కె.రామారావు, వి. కిరణ్‌కుమార్, పి.దామోదరరావు, కె. కష్ణాజీరావు, టి. మల్లికార్జునరావు, ఎ. సురేష్, సి.ఉమా అను, ఎం.అనిత వివారిణి, వై. ఉమాజ్యోతి ట్రైబల్ వెల్ఫేర్: బి.సురేష్ కుమార్, ఎం.అప్పలనాయుడు, **ఏకలవ్య 'ఇరిగేషన్ సోర్సు:** ఎ. అప్పలసూర్య నారాయణ. **రిజిస్ట్రేషన్:** టి.రమేష్, సీహెచ్ ఉమామహేశ్వర రావు, **ఇంటెలిజెన్స్:** ఎల్.చిన్నారావు, టి.అప్పల నాయుడు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

భారత గణతంత్ర 75 వేడుకలు పార్వతీపురం మన్యం జిల్లాలో ఘనంగా జరిగాయి. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పాఠశాలల వద్ద, ప్రయివేట్ పాఠశాలల వద్ద మువ్వెన్న జెండాను ఎగురవేశారు.

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ఐటిడిఎలో రిపబ్లిక్ డే సందర్భంగా 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐటిడిఎ పిఒ కల్పనాకుమారి జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఐటిడిఎ అభివద్ధి పథంలో నడపడానికి కృషి చేస్తామన్నారు గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించు సాంస్కృత కార్యక్రమాలు తిలకించారు. అలాగే ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు 92మంది ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎపిఒ రోసిరెడ్డి, డిడి అన్నదొర, ఇఇ సింహాచలం, జిసిసి డిఎం సంధ్యారాణి, పిహెచ్ఒ గణేష్, పిఎఒ హరికృష్ణ, స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకప్ దయానంద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని రామగిరి క్షేత్రానికి ఆనుకొని ఉన్న భారతీ ఇంటర్నేషనల్ స్కూల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ఎస్పీ పెంటయ్య, ప్రిన్సిపల్ నవీన్ కుమార్ జెండా ఆవిష్కరించారు.

ఎస్పీ కార్యాలయంలో

పార్వతీపురంరూరల్ :స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు, అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్‌పి ఒ.దిలీప్ కిరణ్, డిఎస్‌పి సునీల్ షరోన్, ఎఆర్ డిఎస్పీ శేషాద్రి, ఎస్బి సిఐ సిహెచ్.లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలోని...


గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ మహమ్మద్ షేక్ అకిబ్ జావేద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఎంపిపి మజ్జి శోభారాణి, జెడ్ పి టి సి బలగరేవతమ్మ హాజరయ్యారు. అటవీ శాఖ కార్యాలయంలో డిఎఫ్ఒ ప్రసూన ఆవిష్కరించారు. .

మున్సిపల్ కార్యాలయంలో...

పార్వతీపురంటౌన్ : 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్ర వారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరీ, వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణితో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు సచివాలయాల ఉద్యోగులకు, మున్సిపల్ కార్యాలయంలో పలు విభాగాల అధికారులకు, సిబ్బందికి, బహుమతులను అందజేస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిల్ సభ్యులు, పలు విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో....

స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.


కురుపాంలో జెండా వందనం చేస్తున్న జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ రమేష్‌కుమార్

కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సాలూరు :75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను తహశీల్దార్ బాలమురళీకృష్ణ ఎగురవేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సిఎం రాజన్నదొర కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్ టి.జయరాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి కె.రమేష్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. బెంచ్ కోర్టు జడ్జిలు ఎ.రమణ, కె.శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడ్డి తిరుపతి రావు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ వెంకట విద్యాగిరి పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. అంతకు ముందు 75వ గణతంత్ర దినోత్సవాన్ని సూచిస్తూ కూర్చున్న ప్రదర్శన నిర్వహించారు.


సీతంపేట : ఐటిడిఎ వద్ద జెండా ఎగురవేస్తున్న పిఒ కల్పనాకుమారి

కురుపాం : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఎ.రమేష్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎస్.అప్పారావు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆర్.రమేష్‌కుమార్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్, పలు కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధుల అధికారులు పాల్గొన్నారు

మక్కువ : మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జెండా ఎగురవేసి వదన సమర్పణం చేశారు. తహశీల్దార్ కె.సూర్యనారాయణ, ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ, ట్రాన్స్‌కో ఎడిఇ రంగారావు, పిహెచ్‌సి వైద్యాధికారులు హరికృష్ణ, నిఖిల, రఘుకుమార్, కిరణ్‌కుమార్, ఎంఇఒలు సత్యనారాయణ, శ్యామసుందర్, ఎస్సై పి నరసింహమూర్తి ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేసి వందన సంవత్సరం చేశారు.

పాచిపెంట : మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం.రాజశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బి ప్రమీల జాతీయ పతాకాన్ని ఎగరవేశారు

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని 27 పంచాయతీల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ, తహశీల్దార్, జిసిసి కార్యాలయాలు, ఆర్ఐటిఐ, ఎల్విన్‌పేట పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రిన్సిపాళ్లు,హెచ్ఎంలు, గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి దీనమయ్య, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గిరిబాబు, గుమ్మలక్ష్మీపురం సర్పంచి బి.గౌరీశంకర్‌రావు, వైస్ ఎంపిపి నిమ్మక శేఖర్ తదితరులు పాల్గొన్నారు. జియమ్మవలస మండలంలోని 31 పంచాయతీల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద మేరంగిలో సత్య కైలాస్, తిరుమల సాయి ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

వీరఘట్టం : మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్ సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డి.శ్వేత, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఎఇ బాలాజీ, పిహెచ్‌సి వద్ద వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎం గోవింద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ సిహెచ్ సుధాకర్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం కుమారస్వామి జాతీయ జెండాలు ఎగురవేశారు.

భామిని : ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ జీలకర్ర ఉమామహేశ్వరీ జెండా ఎగురవేశారు. వైస్ ఎంపిపి బోనగడ్డి ధర్మారావు, జెడ్‌పిటిసి బొడ్డేపల్లి ప్రసాదరావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం: మండలంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వద్ద తహశీల్దార్ ఎన్వి రమణ, ఎంపిడిఒ కార్యాలయంలో ఇఒపిఆర్‌డి కుమార్ వర్మ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ లంక శ్రీనివాసరావు, పిహెచ్‌సి, ఆయుర్వేద, పశువైద్య కేంద్రాల్లో వైద్యాధికారులు, అప్పయ్యపేట విద్యుత్ కార్యాలయంలో ఎఇ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ దాసరి త్రినాథ్, జోగమ్మపేట ప్రతిభా కళాశాలలో ప్రిన్సిపల్ పోల వెంకటనాయుడు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ కె.ఈశ్వరరావు, కెజిబివి బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ జొన్నాడ సంధ్య, సీతానగరం, బూర్జ, మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు ఇల్లా ప్రసన్న లక్ష్మి, ఎం.మీసాల సన్యాసినాయుడు, వోలేటి తవిటినాయుడు, ఎం.శివున్నాయుడు, మూడడ్ల శంకరరావు, చుక్క శ్రీదేవి, గెడ్డలుప్పి కృషి విద్యానికేతన్‌లో కరస్పాండెంట్ డి.శ్రీనివాసరావు, హెూలీక్రాస్ పాఠశాల, డివైన్ పాఠశాలలో జెండాను ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఇఒలు జి.సూరిదేముడు, ఎం.వెంకటరమణ, ఎపిఎం తేలు శ్రీరాములు నాయుడు, హౌసింగ్ జెఇ జానకీరాం, డిటి చిట్టెమ్మ, ఆర్ఐ శ్రీనుబాబు, తదితరులు పాల్గొన్నారు. అన్ని సచివాలయాల్లోనూ, వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో, వివిధ సంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.


కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న జెసి గోవిందరావు

కబడీ విజేతలకు సన్మానం

ప్రజాశక్తి - కురుపాం

ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన మండలంలో మొండెంఖల్‌కు చెందిన టీమ్‌ను సర్పంచ్ ఐ.గౌరీశంకర్, ఎంపిటిసి సభ్యులు జి. విద్యారాణి, పంచాయతీ కార్యదర్శి ఎ.వెంకటనాయుడు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నియోజవర్గ స్థాయిలోనే కాకుండా జిల్లా జోనల్ రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఐ.రామకృష్ణ, రేవు సత్తిబాబు గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - బలిజిపేట

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌కు మండలంలోని పెదపెంకిలో ఘనంగా నివాళ్లు అర్పించారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి ఆ గ్రామ సర్పంచ్ నగిరి పాపారావు సమక్షంలో అరుణోదయ యువజన ఘనంగా నివాళ్లు అర్పించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకులు సంజీవ నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిబద్ధతకు మారుపేరని వివరించారు. నాడు ఆయన రచించిన రాజ్యాంగం నేడు బడుగు బలహీన వర్గాలకు ఆయువుపట్టుగా మారిందని గొప్ప ఆలోచనలు చేసి రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంధ్యారాణే అభ్యర్థి


మండల టిడిపి నాయకులు

ప్రజాశక్తి - మక్కువ

సాలూరు నియోజకవర్గంలో ఏళ్ల తరబడి సేవలు చేస్తూ టిడిపి శ్రేణుల్లో జవసత్వాలు కూడగట్టిన నియోజకవర్గ ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి రానున్న ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆమెనని మండల తెలుగుదేశం పార్టీ ముక్తకంఠంగా వెల్లడించింది. శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావునాయుడు నివాసం వద్ద మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి వారికి నచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ విధమైన పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులను ప్రజల్లోకి తీసుకువెళ్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంటూ ప్రచారం చేయడం సిగ్గుచేటనే ఆయన విమర్శించారు. బిజెపి, వైసిపిలో చేరి మళ్లీ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీకి నష్టం వాటిల్లా చేస్తున్న వారిపై చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదేశాలు మేరకు మండల పార్టీ అంతా ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో సాలూరు నియోజకవర్గం నుంచి గుమ్మడి సంధ్యారాణి పోటీ చేస్తారని, పార్టీ విస్తృత సమావేశంలో చంద్రబాబు స్వయంగా వెల్లడించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున మండలంలోని పార్టీ శ్రేణులంతా రానున్న రోజుల్లో సాలూరు నియోజకవర్గంలో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్ తవిటినాయుడు, పి.మల్లేశ్వరరావు, బి.గౌరీశంకర్, ఎం.సింహాచలం, బి.వాసుదేవరావు, బి.భూషణ్, వివిధ పంచాయతీల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆర్‌బికె ద్వారా రైతులకు సేవలు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం


ఆర్‌బికెను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

జియమ్మవలస మండలం కుదమలో రైతు భరోసా కేంద్రాన్ని కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశం ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ప్రభుత్వ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, మండల కన్వీనర్ గౌరీ శంకర్రావు, జెడ్పీటీసీ శశికళ, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాటు బండిని లారీ ఢీ కొని దున్నపోతు మృతి

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

పెద్ద బొండపల్లి తామర చెరువు గట్టుపై శుక్రవారం నాటు బండిని వెనుక నుండి లారీ ఢీకొనడంతో బండికి ఉన్న రెండు పోతులలో ఒకటి అక్కడికక్కడే చనిపోయింది. మరొక పోతుకు కాలు విరిగిపోయింది. బందలుప్పికి చెందిన రైతు బి.నాగేశ్వరరావు తన పొలంలోని వంట కట్టెలను నాటు బండిపై పార్వతీపురం తీసుకు వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో రైతు నాగేశ్వరరావు కూడా తీవ్రంగా గాయపడడంతో స్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి -సీతంపేట

ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఖండిస్తూ మండల యుటిఎఫ్ శాఖ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణారావు మాట్లాడుతూ వారం రోజుల్లో ఒపిఎస్ అమలు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. పాఠశాలకు సంబంధించిన అనేక రకాలైన యాప్‌ల వల్ల ఉపాధ్యాయుల సమయం వృథా కావడమే కాకుండా ఉపాధ్యాయులకు పనిభారం ఎక్కువవుతుందన్నారు. కావున యాప్‌లను రద్దు చేయాలని, పిఆర్‌సి అమలు జాప్యం అవుతున్నందున 30శాతంతో ఐఆర్ ప్రకటించాలని అలాగే ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రతిజ్ఞ చేశారు.. వినతిని అందజేసిన వారిలో మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిడ్డిక పకీరు, ఎ.రామారావు, జిల్లా కౌన్సిలర్లు పాలక కృష్ణారావు, కొండగొర్రె సింహాచలం, కోశాధికారి ఎస్.గణేష్ బహు భాషా ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.డొంబు.తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం కేలండర్ ఆవిష్కరణ

కురుపాం : నాయి బ్రాహ్మణుల హక్కుల రక్షణ సాధన కోసం నాయి బ్రాహ్మణులంతా ఐక్యమవాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు చీపురుపల్లి గౌరేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ధూళికేశ్వర ఆలయ ప్రాంగణంలో నాయీ బ్రాహ్మణ సంఘం క్యాలెండరు ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల రక్షణకు నాయీ బ్రాహ్మణులను చైతన్య పరుస్తూ, సమస్యల పరిష్కారానికి సంఘం నిత్యం కృషి చేస్తుందన్నారు. కావున ప్రతి నాయీ బ్రాహ్మణ కుటుంబం ఐక్యతతో ఉండాలన్నారు. కార్యక్రమం నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు అట్టాడ లక్ష్మణరావు, ఎం.గణపతి, ఎ.చిన్నారావు, చీపురుపల్లి తిరుపతిరావు, ఇ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.